# ఆర్టీసీ సేవల్లో సాంకేతికత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ఎ.పి.ఎస్.ఆర్.టి.సి రోడ్డు రవాణా సంస్థ టికెట్ బుకింగ్, ఛార్జీల వసూళ్ల సేవలు ఆటోమేటిక్, డిజిటలైజేషన్ చేస్తున్నట్లు ఈబిక్స్‌క్యాష్ సంస్థ ఛైర్మన్ రాబిన్ రైనా తెలిపారు. బీచ్‌రోడ్డులో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 14,950 బస్సుల కోసం ఇంటలిజెంట్ ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్ సిస్టం రూపకల్పన చేస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్ కటింగ్ మిషన్లు, టికెట్ కలెక్షన్ సహా అన్ని అంశాలను ఆటోమేట్ చేయడానికి సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఆదాయం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవడం, బస్సులు సకాలంలో గమ్యస్థానాకి చేరుకోవడంతో పాటు పలు అంశాలను డిజిటలైజేషన్ చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. త్వరలో డిజిటైలేషన్ అమల్లోకి వస్తుందన్నారు. ఈ ఒప్పంద వ్యవధి పని అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమలులో ఉంటుందన్నారు.